కవర్లోకి రావు వెళ్ళగానే చూశాను. రాఘవేంద్రరావుగారి బ్యాక్ కనిపించింది. ఫర్వాలేదు అనుకున్నాను. పెద్ద ప్రొద్దుటినించి నా బుర్రంతా చెడగొట్టాడు మహాప్రభువు. పది రోజులనించి రోజూ జేబులో డబ్బులు వుంటున్నయి లేదు. శ్రీమతితో అంటే "మనమనిషి" అన్నది. ఇవాళ ప్రొద్దున గదిలోకి అడుగు పెట్టగానే జేబులో డబ్బు తీస్తూ కనిపించాడు మా వాడు. రెండు తగిలించాలనుకున్నాను కానీ తల్లి అడ్డు వచ్చింది. తర్వాత ఆఫీసుకెళ్ళినా యిదే ఆలోచన. అంతలో రాఘవేంద్రరావు గారు గుర్తుకువచ్చారు. కళ్ళజోడు అప్పుడప్పుడు పెట్టుకుపోక ఆయన చాలాసార్లు నా చెయ్యి చూసి చెప్పిన విషయాలు చాలా జరిగాయి. జడ్జీగా రిటైర్ అయిన ఆయన హస్తసాముద్రికం ఈ పామిస్ట్రీ చెప్తుంటారు. ఆయనకు వాడి చెయ్యి చూపించాలని ఎన్నో సార్లు అనుకున్నాను. ఇవాళ ఈ దృశ్యం చూసిన దగ్గర్నించి ఒక్క రోజులో పది సార్లు అనుకున్నాను.

హాల్లోకి రాగానే ఎప్పటిలాగే కిటికీదగ్గర్ని కుర్చీలో కనపడేలా కూర్చుని కనిపించారాయన. చూస్తూనే "రా మూర్తి" అన్నారు.

పదిరోజులైందేమో ఆయనను చూసి అంతే. కాని ఇప్పటి మనిషి ఏమిటీ ఆయన రాఘవేంద్రరావుగారంటే నమ్ముతారా ఎవరైనా?

అరవయ్యేళ్ళు వుండి కనిపించని వయస్సు ఇప్పుడు ఆయనలో ఇదిగో నా ప్రతాపం అన్నట్టున్నది.

అంత వయస్సులోనూ నిర్మలంగా నవ్వే ఆయన కళ్ళు ఇప్పుడు చాలా భారంగా వున్నాయనిపించింది నాకు.

ఇంత మార్పుకు కారణమేమిటో మరి. పదిరోజుల్లో పదేళ్ళు వచ్చాయా అనిపించేలా వున్నాయా ముఖ భంగిమ.

దూరంగా వున్న కుర్చీ జరుపుకుని ఎదురుగా కూర్చున్నాను.

కాసేపు మాట్లాడలేదాయన.

చివరకు నేను అన్నాను "మీరు వీలు చూసుకుని మావాడి చెయ్యి చూడాలి" అని.

తలెత్తి నావైపు సూటిగా చూశారాయన కాసేపాగి మెల్లగా అన్నారు.

"లేదు మూర్తి .... ఇంకా నేను ఎవరి చేతులు చూడదలుచుకోలేదు"

ఆశ్చర్యం వేసింది నాకు. ఆయనంతట ఆయన అనేకసార్లు నన్ను పిలిచి చెయ్యి చూపించమనేవారు - మరి యిదేమిటి?

నా ఆశ్చర్యమును గమనించినట్లుగా అన్నారాయన, "నిజం మూర్తి .... ఇంక నేను ఎవరి చెయ్యి చూడదలుచుకోలేదు" అని.

ఒక్క క్షణం ఆగి "కారణం అడగవద్దు" అన్నారు ఆయనతో నాకు వున్న చనువును పురస్కరించుకొని.

ముఖం వంచ గద్దు అప్పుడుండగా అన్నారు. "కారణమా" అని.

అవునన్నట్లు తలాడించాను.

"మా వసంతు తెలుసా .... ఫోటోలో వుంటున్నాడని చెప్పలా" అన్నారు.


తెలుసన్నట్లు చూశాను.

"దానికి రెండోసారి కుదిరి. వాళ్ళ నాన్న యస్. ఐ. అందరూ ఎప్పుడేవరో వాళ్ళే పిలుచుకెళ్ళి. చివరకు విసిగి యిక్కడకు పంపించాడు. నాలుగేళ్ళ క్రితము పదేళ్ళకు అయిందని పించాడు బిడ్డ ఎలాగో. నాకు నూట్లపైన రెండోసారి తప్పినప్పుడు అమ్మాయి అడిగింది "నాన్నా.... రాస్త పీడచెయ్యి చూసి చదువుగీత వుందో, లేదో చెప్పమని." నిజం చెప్పాలంటే నా మటుకు నేనే ఆశ్చర్యపోయాను వాడి హస్తరేఖలు చూసి చదువురాక తప్పదనిపించింది. అయితే ఘనముహూర్తం ఎక్కువ వుంటదేమో అనిపించింది. అదే అన్నాను. నమ్మినట్లు చూసింది. దెబ్బెవెళ్ళ ఏమిస్తే దని కూడా చెప్పాను. బిడ్డ్యే అనగానే ఏదో నా త్రకనే యూనివర్సిటీలో

# సీసరేఖ

బి. జ్యోతిర్మయి
&
ప్రతాప రవి శంకర్






ఎమ్మేలో జాయిన్ అవుతానని పోయాడు వాడు. మళ్ళీ మొన్న కలిశాడు. ఈలోపునే అమ్మాయి ఉత్తరం వ్రాసింది. వాడి ఎమ్మే పూర్తయిందని. నేను చెప్పిందే నిజమైందని. అంతవరకు బాగానేవుంది పెద్దన్నయ్య సులోచనను మురళి కివ్వాలని వున్నదని వ్రాశాడని వ్రాసింది. నేను నవ్వుకున్నాను. ఐదేళ్ళక్రితం ఈ మాట అన్నప్పుడు ససేమిరా ఆ చదువురాని వెధవకు యివ్వనన్నవాడే మా పెద్దబ్బాయి మరి" అన్నారు ఆయన. ఆగి నావైపు చూశారు. చటుక్కున తలతిప్పుకున్నారు.

నాకు నిజంగాఆశ్చర్యమనిపించి."ఐరన్ మేన్" అని పేరుపొందిన ఆ మనిషికంట్లో కన్నీటి జల్లు.

రెండు క్షణాలు ఎవ్వరమూ మాట్లాడలేదు.

పదిహేను రోజులక్రితం వసుంధర, మురళి వాళ్ళ నాన్న అందరూ వచ్చారు. అనుకోకుండా వాళ్ళు రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది నాకు."

"మురళికి బెంగుళూరులోని టెక్స్‌టైల్స్ ఫ్యాక్టరీలో బిజినెస్ మేనేజర్‌గా ఉద్యోగం వచ్చిందని, ఎలాగూ వాడు వస్తున్నాడని తామూ వచ్చామని అమ్మాయి అన్నప్పుడు ఇంకా ఆశ్చర్యపోయాను."

"ఆ సాయంత్రం అందరం భోజనాలకు కూర్చున్నప్పుడు. వసుంధర అన్నది "నాన్నా నీవు వాడి చెయ్యి చూసి చదువు రాక తప్పదన్నప్పుడు నమ్మలేదు. నేను కాదనుకో అందరూ అంతే. కాని నీవు చెప్పినదాంట్లో యిప్పుడు ఒకటి జరగలేదు మరి" అన్నది.

"అదేమిటే" అన్నది వసుంధర తల్లి"

"అవునమ్మా డబ్బు ఎక్కువగా వుండదన్నాడు. మరి మురళికి నిండా పాతిక దాటలేదు. అప్పుడే దాదాపుగా వెయ్యి రూపాయల జీతము మరి. అన్నయ్య సులోచనను యిస్తానని వొకటే ఉత్తరాలు వ్రాస్తున్నాడు. వాడికి అది ఒక్కత్తే సంతానమయ్యె. వాడి ఆస్తి అంతా వీడికి రాదుమరి" అంటూ నవ్వింది మా అమ్మాయి."

విన్న వార్తకు ఆశ్చర్యపోతూ "ఇదేమిటండీ" అన్నట్లు చూసింది మా ఇంటావిడ.

నేనేమీ మాట్లాడలేదు.

ఆ సాయంత్రం మరోసారి మురళి

చెయ్యి చూశాను. చాలా రేఖలు మారిపోయాయి. ధనరేఖ మరీనూ. అదివరకు వున్నదా, లేదా అని అనుమాన మొచ్చేలా వుండేది. ఇప్పుడు అరచెయ్యి ఆ చివర నుంచి ఈ చివరకు మణికట్టు దగ్గరినుంచి చంద్ర, బుధ స్థానాల మధ్యనించి శని స్థానము వరకు పాకటే రేఖ వుంది. వసుంధరతో అన్నాను. "ఇన్ని చేతుల్లో ధన రేఖలు చూశాను. కాని యిలా యింతపొడుగునా ధనరేఖ ఎవరి చేతుల్లోనూ చూడ లేదు" అన్నాను."

"ఏరా.... యింత పొడుగు ధనరేఖ ఏమిట" అన్నాను మురళితో.

"వాడు పకపక నవ్వేడు" అంటూ చెప్పటము వున్నట్టుండి ఆపేశారాయన. ఆయన గొంతు మరీ గద్గదికమైపోయింది. పై పంచతో కన్నీరు వత్తుకున్నారు.

నాకు మాటలు పెగలలే. అదృశ్యంచూచి.

"ఇది జరిగిన మూడోరోజు సాయంత్రము మా యింటికి వచ్చాడు మురళి. నిజానికి వచ్చింది వాడు కాదు. జీవము లేని వాడి శరీరం...." అన్నారాయన జీరబోయిన గొంతుతో.

"అదే మిటి" అనగలిగేను నేను అతి కష్టంమీద. బలవంతాన గొంతు సవరించుకుంటూ "సాయంత్రం బీచ్‌కి షైరుకు వెళ్ళాడుట. ఎవరి పిల్లవాడో సముద్రములోకి వెళ్ళేడుట. వాడు బాగా లోపలికి వెళ్ళేదాకా చూడని ఆ పిల్ల వాడి తల్లి హటాత్తుగా చూసి కేకలు వేసిందిట. ఆ కేకలు విని వీడు ఆ కుర్రవాడిని రక్షించబోయి ఓ పెద్ద కెరటం దెబ్బకు ...." అనగలిగేరాయన మెల్లగా.

నాకు శరీరం మొత్తం వొణికినట్లనిపించింది.

కాసేపాగి మళ్ళి అన్నారాయన "వసుంధర యిప్పుడు హాస్పిటల్లో వుంది. ఆమెకు మతి స్థిమితము తప్పింది. యిప్పుడిప్పుడే కొత్త కోలుకుంటున్నది. నేను కనపడగానే "యింత పొడుగు ధనరేఖ ఏమిటి" అంటుంది. కనిపించినవాళ్ళ చెయ్యి బలవంతాన పట్టుకుని "నీ ధనరేఖ పొడుగు కొలుస్తాను వుండు" అంటున్నది" అన్నారాయన.

అప్పటి ఆయన ముఖ భంగిమ చూడలేననిపించి గబగబా బయటకు వచ్చేశాను.

★

